ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ఓం శ్రీ గురుపరబ్రహ్మణే నమః ఓం శ్రీ పరాశక్త్యై నమః

# శ్రీ సర్వాధిష్ఠాన చైతన్య, విశ్వమత ప్రవక్త, సమర్థ సద్గురు శ్రీశ్రీశ్రీ హనుమత్ కాళీ వరప్రసాద బాబూజీ మహారాజ్ వారి

# సప్తత్రింశత్ (37వ) వార్షిక పుణ్యారాధన సప్తాహ మహోత్సవములు

## శ్రీ కాళీవనాశ్రమము (శ్రీకాళీ గార్డెన్స్), నంబూరు



## 08-11-2025 శనివారము నుండి
## 16-11-2025 ఆదివారము వరకు



గురుమూర్తిం స్మరేన్నిత్యం। గురోర్నామ సదాజపేత్
గురోరాజ్ఞాం ప్రకుర్వీత। గురోరన్యం న భావయేత్॥

సర్వాధిష్ఠాన చైతన్య, సమర్థ సద్గురు
శ్రీశ్రీశ్రీ హనుమత్కాళీ వరప్రసాద బాబూజీ
మహరాజ్ వారి పరమానుగ్రహముతోను

శ్రీ కాళీ వనాశ్రమ పీఠాధిపతి
పూజ్యయోగిని శ్రీ చంద్రకాళీ ప్రసాద
మాతాజీ వారి మహదాశీస్సులతోను

**జిజ్ఞాసువులైన ఆత్మబంధువులారా!**

సర్వాధిష్ఠాన చైతన్య స్వరూపులు, విశ్వమత ప్రవక్తలు అయిన సమర్థ సద్గురు శ్రీశ్రీశ్రీ హనుమత్ కాళీవరప్రసాద బాబూజీ మహారాజ్ వారి సప్తత్రింశత్ (37వ) వార్షికపుణ్యారాధన మహోత్సవములు స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక బహుళ తదియ ది. 08-11-2025 శనివారము నుండి బహుళ ద్వాదశి ది. 16-11-2025 ఆదివారము వరకు, శ్రీ కాళీవనాశ్రమము (నంబూరు)లో ఆశ్రమాధిపతి, పూజ్యయోగిని శ్రీ చంద్రకాళీ ప్రసాద మాతాజీ వారి ఆధ్వర్యములో సాప్తాహ్నిక దీక్షతో, పంచయజ్ఞ విధి పూర్వకంగా నిర్వహించబడును.

ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటానికి ఆస్తికులైన బంధు, మిత్ర పరివారముతో తాము ఆశ్రమానికి విచ్చేసి అన్ని కార్యక్రమములలోను పాల్గొని, శ్రీ సద్గురు కృపకు పాత్రులు కావలసిందిగా కోరుతూ, మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

ఇట్లు
కార్య నిర్వాహక వర్గము


## శ్రీ కాళీవనాశ్రమము (శ్రీకాళీ గార్డెన్స్)

శ్రీ శ్రీ శ్రీ హనుమత్ కాళీ వర ప్రసాదబాబు ట్రస్టు
నంబూరు, రైల్వేస్టేషన్ ఎదురుగా, పెదకాకాని మండలము, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశం
☎ 9493786602, 9493786603, 9398334345, (0863) 2293564
Website : www. mathaji-babuji.org., e-mail : shkvpbtrust @ rediffmail.com

**పంచయజ్ఞ విధులు :**

1. శ్రీగురు శతసహస్ర నామార్చన యజ్ఞము, 2. అఖండ భగవన్నామ సంకీర్తన యజ్ఞము, 3. అఖండ ధ్యాన యజ్ఞము, 4. శ్రీ గురు కోటి నామ జప యజ్ఞము, 5. అఖండ పారాయణ యజ్ఞము: ప్రతిరోజు స్వామి సన్నిధిలో నిరంతరాయంగా వంతులవారీగా, భక్తులు ఈ క్రింద తెలిపిన విధంగా పారాయణ జరుపుతారు.

| | | |
|---|---|---|
| **08-11-2025** | **శనివారము** | **అఖండ హనుమాన్ చాలీసా పారాయణ.** |
| **09-11-2025** | **ఆదివారము** | **అఖండ ఆదిత్యహృదయ స్తోత్ర పారాయణ.** |
| **10-11-2025** | **సోమవారము** | **అఖండ వేద, ఉపనిషత్, సూక్త, కవచ పారాయణ.** |
| **11-11-2025** | **మంగళవారము** | **అఖండ గురు సహస్రనామ పారాయణ.** |
| **12-11-2025** | **బుధవారము** | **అఖండ శ్రీ మద్భగవద్గీత పారాయణ.** |
| **13-11-2025** | **గురువారము** | **అఖండ శ్రీ గురుగీతా పారాయణ.** |
| **14-11-2025** | **శుక్రవారము** | **అఖండ లలితా సహస్రనామ పారాయణ.** |

**నిత్య కార్యక్రమములు : 08-11-2025 నుండి 14-11-2025 వరకు**

ఉదయం 4.00గం॥లకు మేలుకొలుపు, సుప్రభాతము, 5.00గం॥లకు ప్రాతఃకాల ప్రార్థన, మహామంగళహారతి, 6.00గం॥లకు బ్రహ్మశ్రీ కొండూరు రామ సుబ్రహ్మణ్య ప్రసాద్ గారిచే వేద పఠనము, ఆలయముల దర్శనము, తీర్థ ప్రసాదములు, 6.గం॥15ని॥లకు శ్రీ సద్గురు పాదుకా ప్రదక్షిణ. ఉ॥7.00గం॥లకు అంగ ప్రదక్షిణ (బృందావనం) 9.00గం॥లకు శ్రీ సద్గురునాథుని దివ్య చరిత్ర, శ్రీ శ్రీనివాస రామానుజ దాసుగారిచే ప్రవచనము సత్సంగ సమావేశములు, ఆధ్యాత్మిక ప్రసంగములు, పూజ్యశ్రీ మాతాజీ వారి అనుగ్రహ భాషణము, శ్రీబాబూజీ వీడియో ప్రదర్శన.

మధ్యాహ్నము 2.00గం॥లకు శ్రీ సద్గురు శత సహస్ర నామార్చనము, మహామంత్రపుష్పము, దర్బారు

సాయంకాలము 5.00గం॥లకు పూజ్యశ్రీ మాతాజీ భక్తులకు తీర్థము ఇస్తారు. అనంతరం భక్త సమారాధన,
6.00గం॥లకు సాయంకాల ప్రార్థన, మహా మంగళహారతి.

**విశేష కార్యక్రమములు**

08-11-2025 శనివారము : ఉదయము 9గం॥09ని॥లకు పూజ్యశ్రీ మాతాజీ వారిచే సాప్తాహ్నిక దీక్షా సంకల్పము, అఖండజ్యోతి ప్రజ్వలనము, పంచయజ్ఞ విధులతో దీక్షా ప్రారంభము. రాత్రి 7.00 గం॥లకు శ్రీ సద్గురు దేవుల పుణ్యారాధన.

12-11-2025 బుధవారము నుండి 14-11-2025 శుక్రవారము వరకు శ్రీ బాబూజీ ఉపయోగించిన వస్తువుల (మ్యూజియం) దర్శనము.

12-11-2025 బుధవారము : రాత్రి 7.00 గం॥లకు శ్రీ సద్గురు దేవుల ఊంజల సేవ.(డోలోత్సవం)

13-11-2025 గురువారము : రాత్రి 6.00 గం॥లకు రథోత్సవం

14-11-2025 శుక్రవారము : శ్రీగురుదశమి - తె॥జా॥3.00గం॥లకు శ్రీ సద్గురు దేవులకు రుద్ర, నమక, చమక సహిత మహాభిషేకము,
ఉ॥ 7గం॥లకు సామూహిక సద్గురు పూజలు, ఉ॥9గం.లకు ప్రవచనము, సత్సంగ సమావేశము,
ఉ॥11.00గం॥లకు సద్గురు పాదపూజ
సా॥ 5.04ని॥లకు యాగశాల ప్రవేశము, మండపారాధనలు, అగ్ని ప్రజ్వలన, హోమం, సా॥6.00గం॥లకు దీపోత్సవము,
రాత్రి 7.00గం॥లకు శ్రీసద్గురు దేవుల మహాపుణ్యారాధన.

15-11-2025 శనివారము: ఉ॥ 8.00గం॥ల నుండి హోమం, 11.00గం॥లకు ప్రవచనము, సత్సంగసమావేశము అనంతరం భక్త సమారాధన.
సా॥4.00గం॥లకు హోమం, దర్బారు

16-11-2025 ఆదివారము ఉ॥ 8.00గం॥లకు హోమం, 10.00గం॥లకు పూర్ణాహుతి, ప్రవచనము, దీక్షా విరమణ, భక్త సమారాధన.
సా॥ 6.00గం॥లకు స్వామివారి నగరోత్సవం.

**గమనికలు**

07-10-2025 బుధవారము ఆశ్వీయుజ పౌర్ణమి రోజున శ్రీ సద్గురు మండలదీక్ష స్వీకరించి 41రో. పూర్తిచేసినవారు హోమములో పాల్గొనవచ్చును.
08-11-2025 మరియు 14-11-2025 తేదీలలో జరుగు శ్రీ సద్గురు దేవుల పుణ్యారాధనలో ఈ గురుసంప్రదాయములోని వారందరు తప్పక పాల్గొనవలెను.
నిత్య పూజలు మరియు సామూహిక పూజలలో పాల్గొన దలచిన వారు ట్రస్టు కార్యాలయంలో తమ గోత్రనామములను తగినంత ముందుగా నమోదు చేసుకొనవలెను. సెల్: 9493786602, 9493786603
16-12-2025 మంగళవారము నుండి 15-1-2026 గురువారము వరకు ఆశ్రమములో ధనుర్మాస విశేష కార్యక్రమములు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగును.
సమయానుకూలముగా కార్యక్రమములలో మార్పులు చేర్పులు ఉండవచ్చును. దయతో సహకరించగలరు.

**ఆశ్రమమునకు యిచ్చు విరాళములన్నిటికి ఆదాయపు పన్ను చట్టము సె.80G ప్రకారము రాయితీ లభించును.**